సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...
ఆదివారం 23 ఫిబ్రవరి 2025 , పేజీలు 04
అదిలాబాద్ - మంచిర్యాల





సూర్య
www.suryaa.com
★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్



# ఎన్నికల నిర్వహణలో శిక్షణ ముఖ్యమైనది

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీవక్**



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్**

మెదక్ - నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల శాసనమండలి సభ్యుల ఎన్నికలుబీ సమర్ధవంతంగా నిర్వహించడంలో అధికారులు, సిబ్బంది పొందుతున్న శిక్షణ ముఖ్యమైనదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ 'కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికా అధికారులకు నిర్వహించిన శిక్షణ ౨ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించడంలో అధికారులు, సిబ్బందికి ఇస్తున్న ముఖ్యమైనదని అన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తూడా. తప్పకుండా పాటించి. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ ఒక రోజు ముందు ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని తెలిపారు. జిల్లాలో పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 40 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ శాసనమండలి. సభ్యుల ఎన్నిక కొరకు 18



పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రానికి 300, మీటర్ల వ్యాసార్థం వరిధిలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించి ఎలాంటి ప్రచార సంబంధిత అంశాలు ఉండకూడదని తెలిపారు. పోలింగ్ సమయంలో బ్యాలెట్ బ్యాక్సో ఉన్న స్లిప్పులు, రిజిస్టర్లో నమోదు చేసిన వివరాలలో ఎలాంటి భేదాలు. ఉండకూడదని, ఓటర్లు, రిజిస్టర్లు, సంతకాలు, పరికరాల, ఇతర అన్ని అంశాలలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ సమయంలో ఓటర్ల గోప్యతకు ప్రాముఖ్యత ఇవ్వాలని, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికలలో పోలింగ్ శాతం పెంపొందించాలని, ఎన్నికల ప్రక్రియపై పిక్కలు, ఎ.పి.ఓ.లకు. మాన్యువల్ అందించడం జరుగుతుందని, ఈ 'మాన్యువల్ ప్రకారంగా ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు జరుగునున్న పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సును పోలింగ్ కేంద్రం నుండి స్ట్రాంగ్ రూమ్కు, అర్వాడి నుండి కరీంనగర్లకు తరిలించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలవుతున్న సందర్భంగా ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించినట్లయితే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ క్రింద చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయపట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను

# నిర్వహించేందుకు పకడ్బందీగా పటిష్ట చర్యలు

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**నిర్మల్ ఫిబ్రవరి 22, సూర్య మేజర్ న్యూస్**

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, తదితర అంశాలపై పాత్రికేయులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో మొత్తం 46 ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 19 వేల 107



మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోబోతున్నట్లు తెలిపారు. ఇందులో 17 వేల 141 మంది పట్టభద్రులు, 1966 మంది ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. ఇప్పటివరకు 149 పోస్టల్ బ్యాలెట్ లు వచ్చినట్లు తెలిపారు. పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఎన్నికల సామాగ్రిని ఈనెల 26వ తేదీన ఎన్నికల అధికారులకు అప్పగిస్తామన్నారు. రేపటి నుంచి 26వ తేదీ వరకు ఓటరు గుర్తింపు స్లిప్పులను పంపిణీ చేస్తామన్నారు. ( మిగితా...2లో )

# ప్రజావాణి రద్దు

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాదు,సూర్య మేజర్ న్యూస్**



ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి వచ్చే సోమవారం 24 వ తేదిన రద్దు చేయడం జరిగిందని జిల్లా పాలనాధికారి రాజర్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టభద్రుల, ఉపాద్యాయ ఎన్నికల సందర్భంగా జిల్లా అధికారులు ఎన్నికల విధులు నిర్వహించడం,ఎన్నికల పై శిక్షణా తరగతులు ఇవ్వనున్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణి ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు దీనిని గమనించి కలెక్టరేట్ కు రాకూడదని కోరారు.

## రెండవ శనివారం సెలవు లేదు

బంజారాల ఆరాధ్య గురువుశ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల ను పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని రాం లీలా మైదాన్‌లో నిర్వహించనున్న జయంతి వేడుకల సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తూ శు క్రవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రెండవ శనివారం ఏప్రిల్ 12 న వర్కింగ్ డే గా ప్రకటించారు.

### ఎం. ఎల్. సి. ఎన్నికల ప్రక్రియ

# పారదర్శకంగా నిర్వహించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాదు బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను



ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా, సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గ ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈ నెల 27వ తేదీన జరగనున్న పోలింగ్ ప్రక్రియ కొరకు నియమింపబడిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, అదనపు ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎం.ఎల్.సి. ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా పర్యవేక్షించాలని, ప్రిసైడింగ్ అధికారి డైరీ పై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. టెండర్ ఓట్ చాలెంజ్ ఓటులో ప్రతి కవర్ పై అవగాహన పెంచుకోవాలని, అదనపు పోలింగ్ అధికారి, పోలింగ్ క్లర్కులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటు చేయాలని, ఉపయోగించిన బ్యాలెట్ పేపర్లు, ఉపయోగించని బ్యాలెట్ పేపర్ల వివరాలు నమోదు చేయాలని, బ్యాలెట్ పేపర్లు వరుస సంఖ్యలో ఉండేలా చూడాలని తెలిపారు. ఎన్నికలు పూర్తిగా బ్యాలెట్ పద్ధతిలో జరుగుతాయని, బ్యాలెట్ బాక్సులపై ఏజెంట్ల సమక్షంలో సీలువేయాలని, ప్రిసైడింగ్ అధికారి ప్రతి సమాచారాన్ని డైరీలో నమోదు చేయాలని తెలిపారు. పోలింగ్ ముందు రోజు ఎన్నికల సామాగ్రి బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, కవర్లు, డైరీలను పోలింగ్ సిబ్బందికి అందజేయడం జరుగుతుందని, మెటీరియల్ తీసుకున్న తర్వాత అధికారులు, సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించాలని, వ్యాలెట్ పేపర్ లో వరుస సంఖ్య పరంగా చూసుకోవాలని, భద్రతా చర్యలతో పోలింగ్ కేంద్రానికి చేరుకున్న తర్వాత ఓటింగ్ కంపార్ట్మెంట్, ఏజెంట్ల కుర్చీ, సిబ్బంది కూర్చునేందుకు ఫర్నిచర్ వరుస క్రమంలో ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియను ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత భద్రత సిబ్బంది మధ్య కరీంనగర్ రిసీవింగ్ సెంటర్ లో అప్పగించాలని, ముఖ్యంగా రిసైడింగ్ అధికారి తన డైరీలో వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని, స్థానిక తహసిల్దార్ సమన్వయం చేసుకొని పోలింగ్ కేంద్రంలో వసతుల ఏర్పాటు చేయాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో పూర్తి సౌకర్యాలు కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ, గురుకుల పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్తో కలిసి జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్, వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి, అల్ప సంఖ్యాక వర్గాల శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ఆశ్రమ, గురుకుల పాఠశాలలు, కస్తూరిభా గాంధీ విద్యాలయాలు, వివిధ సంక్షేమశాఖ పరిధిలో కొనసాగుతున్న వసతి గృహాలలో విద్యార్థినీ, విద్యార్థుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలకు ధీటుగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు



కల్పించడంలో భాగంగాన ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, వంటశాలలు, భోజనశాలలు, మూత్రశాలలు, శౌచాలయాలు, ప్రహారీగోడ, అదనపు గదులు ఇతర అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ, మైనార్టీ సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల పరిధిలోని పాఠశాలల్లో సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లాలోని నెన్నెల, కాసిపేట, హాజీపూర్, జన్నారం, తాండూర్ మండలాల గిరిజన విద్యార్థుల కొరకు ప్రధానమంత్రి జె.యు.జి.ఎ. వధకం క్రింద నూతన వసతిగృహ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. విద్యార్థుల సంక్షేమంపై వసతిగృహాల సంక్షేమ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని, వసతిగృహాలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైతే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సహకారం తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలల భవనాలకు ప్రహారీగోడ:. ఏర్పాటు చేసేందుకు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, భోదనేతర సిబ్బంది నిబంధనలు ఉల్లంఘించినట్లయితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం, జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీటి రాజేశ్వరి, సాంఘిక సంక్షేమశాఖ అధికారి నాగేశ్వర్రావు, ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులంతా

# తమ విధుల పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ఫిబ్రవరి 22, సూర్య మేజర్ న్యూస్**

ఎమ్మెల్సీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులంతా తమ విధుల పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విధులు నిర్వహించబోవు అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. మాస్టర్ ట్రైనర్లు అధికారులకు ఎన్నికల ముందు, ఎన్నికల సమయంలో, ఎన్నికల తర్వాత నిర్వహించవలసిన విధులపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. పోలింగ్ ప్రక్రియకు వినియోగించే బ్యాలెట్ బాక్సులు, అన్ని రకాల ఫారములతో నమూనా ఓటింగ్ ప్రక్రియను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని 46 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ర్యాంప్, వీల్ చైర్లు, మరుగుదొడ్లు, విద్యుత్, తదితర వసతులు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలన్నారు. ఎన్నికల







రోజు ముందు, ఉదయమే ఎన్నికల విధులు నిర్వహించు అధికారులు పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియానికి చేరుకొని తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రిని తీసుకొని, తమకు ఇచ్చిన సామాగ్రిని ఒకటికి రెండుసార్లు సరి చేసుకోవాలి అన్నారు. తమకు అందజేసిన ఎన్నికల పేపర్ సామాగ్రిలో ముద్రణ లోపం ఉన్నా, చిరిగిపోయిట్లు ఉన్న వాటిని తిరిగి వెనక్కి ఇచ్చి, వేరే సామాగ్రిని తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాల పోస్టర్లు, ఓటర్లకు అవగాహన కల్పించేలా పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 14 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకదానిని ఓటరు ఓటు వేయడానికి తమ వెంట తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఈ గుర్తింపు కార్డులలోని చివరి 4 అంకెలను సంబంధిత ఫారాలలో అధికారులు నమోదు చేయాలన్నారు. మొదటగా ఓటరు పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించగానే ఓటరు వివరాలను సరిపోల్చి, ఎడమచేతి చూపుడు వేలుకు సిరాను పూయాలన్నారు. దివ్యాంగ ఓటర్లకు సంబంధించి, 18 సంవత్సరాల నిండిన వారిని సహాయకులుగా ఓటు వేయడానికి అనుమతించాలన్నారు. వీరికి సాధారణానికి భిన్నంగా కుడి చేతి చూపుడు వేలుకి సిరాను రాయలన్నారు. వీరి నుంచి సంబంధిత ధృవీకరణను తీసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రారంభం కాగానే ప్రతి రెండు గంటలకు ఒకసారి నమోదైన ఓటింగ్ వివరాలను పైఅధికారులకు అందజేయాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే సామాగ్రిని జాగ్రత్తగా నిర్దేశిత ప్రదేశాలకు చేర్చాలన్నారు. అధికారులు తమ ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించి, ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం అధికారుల సందేహాలను మాస్టర్ ట్రైనర్ లు నివృత్తి చేశారు. ఈ శిక్షణ సమావేశంలో మాస్టర్ ట్రెయినర్లు రవి, లింబాద్రి లు, ఎన్నికల విధుల్లో పాల్గొనబోవు అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి హామీతో కాంగ్రెస్ పార్టీలోనే కోనేరు కోనప్ప

**కాగజ్‌నగర్ సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ: కాంగ్రెస్ పార్టీకి రాజీనామాపై సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప వెనక్కితగ్గారు. కోనప్పను సీఎం రేవంత్ రెడ్డి పిలిచి చర్చించి పలు హామీలు ఇవ్వడంతో నిర్ణయం వెనక్కి తీసుకున్నట్లు తెలుస్తోంది.? ఈ భేటీలో సీఎంతో పాటు మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఉన్నారు. అయితే నిన్న కాంగ్రెస్ను వీడుతున్నట్లు ప్రకటించిన కోనప్ప గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రసన్నహరికృష్ణకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.



### ఉపాధ్యాయపట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను

# నిర్వహించేందుకు పకడ్బందీగా పటిష్ట చర్యలు

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

మొదటి పేజీ తరువాయి...

ఓటరు ఓటు వినియోగం పై అవగాహన పెంపొందించడానికి ఆర్డీఓ కార్యాలయంలో 24, 25వ తేదీల్లో అవగాహన కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో లైవ్ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు మాస్టర్ ట్రైనర్లచే రెండుసార్లు శిక్షణ కార్యక్రమం నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. అనంతరం పౌరసరఫరాల శాఖ పై కలెక్టర్ మట్లాడుతూ, జిల్లాలో ప్రత్యేకంగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై యాప్ ను తయారు చేసినట్లు తెలిపారు. సమయానికి సీఎంఆర్ బియ్యాన్ని అందివ్వని 8 మంది రైస్ మిల్లర్లను గుర్తించి, రెవెన్యూ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. పరిహారం చెల్లించని మిల్లర్ల నుంచి దాదాపు 30 ఎకరాల భూమిని, ఇతర ఆస్తులపై రెవెన్యూ రికవరీ చట్టం ప్రయోగించి బ్లాక్ చేసినట్లు తెలిపారు. జిల్లాలో బియ్యం అక్రమ రవాణా జరగకుండా అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట భద్రతా చర్యలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలుపరుస్తున్న బాలశక్తి కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 20వేల మంది విద్యార్థులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య కార్డులను రూపొందించినట్లు తెలిపారు. నిర్మల్ ఉత్సవాల విజయవంతంలో కీలక పాత్ర పోషించిన పౌర సంబంధాల అధికారిని, ప్రింట్, ఎలక్ట్రానిక్ పాత్రికేయులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, ఈడిఎం నదీం, పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లల సంక్షేమానికి

# ప్రత్యేక చర్యలు

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాదు బ్యూరో,ఫిబ్రవరి 22, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, మహిళల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లాలోని సిర్పూర్ (యు) మండలం రాఘాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లు, నిత్యవసర సరుకులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ లోపం కలిగిన పిల్లలను గుర్తించి వారికి సకాలంలో పౌష్టిక ఆహారం, మందులను అందించి సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రం పరిధిలో గర్భం దాల్చిన మహిళలు సమీప ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తమ వివరాలు నమోదు చేసుకుని సమయానుసారంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు తీసుకునేలా చర్యలు తీసుకోవడంతో పాటు గర్భస్థ సమయంలో తీసుకోవలసిన పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించాలని తెలిపారు. వేసవికాలం సమీపిస్తున్నందున ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు ప్రణాళిక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీని సందర్శించి మొక్కల సంరక్షణ చర్యలను పరిశీలించారు. వేసవికాలంలో మొక్కల రక్షణలో భాగంగా సమయానికి నీటిని అందించాలని, ప్రతి ఇంటికి మొక్కలు అందేలా అవసరమైన మేరకు సిద్ధం చేయాలని తెలిపారు. మొక్కల పరిరక్షణ చర్యలలో భాగంగా షెడ్ నెట్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం లింగాపూర్ మండలం గుమునూర్ గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మాల సంఘం నాయకుడు బీసీలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలి

**- బీసీల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదు**

**- బీసీ సంక్షేమ సంఘం**



**మందమర్రి,ఫిబ్రవరి22,సూర్య మేజర్ న్యూస్.**

బీసిలలో ఐక్యత లేదనీ, వారికి ఎప్పటికీ రాజ్యాధికారం దక్కదని, రాజకీయం అంటే వారికి తెలియదని బీసీల ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసేలా మాట్లాడిన మాల సంఘం నాయకుడు పైడిమల్ల నర్సింగ్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని పట్టణ బీసీ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల బీసీలపై మాల సంఘం పైడిమల్ల నర్సింగ్ బిసిల ఆత్మ గౌరవాన్ని కించపరుస్తూ, చులకన చేస్తూ అవమాన పరిచే విధంగా ఇష్టానుసారంగా మాట్లాడిన మాల సంఘం నాయకుడు పైడిమల్ల నర్సింగ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, కులాల మధ్య రెచ్చగొట్టే వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్ ఇటీవల నిర్వహించిన విలేకరుల సమావేశంలో చెప్పినప్పటికీ మాల సంఘం నాయకుడు పైడిమల్ల నర్సింగ్ నుండి స్పందన రాలేదని, ఇప్పటికీ కూడ బహిరంగ క్షమాపణ చెప్పని పక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని, వాటికి పూర్తి బాధ్యత పైడిమల్ల నర్సింగ్ వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. అసలు ఏ పార్టీలో ఉండి ఏం మాట్లాడుతున్నాడో తెలియకుండా ఉందనీ, ఒకవైపు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు కుల ఘననకు అనుకూలంగా మాట్లాడిన ముఖ్యమంత్రిని కాదని బీసీల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. అసలు మాల సంఘంలో ఎవరికి ఏం పోస్టు ఉందో కూడా తెలియకుండా ఆ సంఘ సభ్యులకు అర్థం కాకుండా ఉందని అన్నారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాలన్నీ కలుపుకొని ముందుకు వెళ్లాల్సిన సమయంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైనది కాదన్నారు. ఖబర్దార్ నర్సింగ్ బీసీల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరిస్తూ, బే షరతుగా క్షమాపణ చెప్పి తీరాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్, గౌరవ అధ్యక్షుడు పోల్ శ్రీనివాస్, మందమర్రి పట్టణ యువజన అధ్యక్షుడు మూడారపు శేఖర్, రామస్వామి, బేర వేణుగోపాల్ రావు, దేవరపల్లి ప్రభాకర్, పోల్ సంపత్, మునిసెట్టి సత్యనారాయణ, మాడగోని శంకర్ బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## హొటళ్లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

**- కుళ్ళిన మాంసం, చికెన్ , తినుబండారాలు లభ్యం**

**కాగజ్ నగర్,సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ పట్టణంలోని పలు హొటళ్లపై ఫుడ్ సేఫ్టీ



అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. స్థానిక కాకతీయ, శ్రీసాయి హొటల్, మైఫిల్ హొటల్లో తణిఖీలు చేపట్టడం జరిగింది. మైఫిల్ హొటళ్ళో నిలువ ఉంచిన మాంసం,చికెన్,పలు తినుబండారాలు బయటపడటంతో హొటల్ యజమానికి అధికారులు నోటీసులు జారీ చేశారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి గెలిపించాలి ...ఆత్రం సుగుణక్క

**ఆదిలాబాద్ (ఉట్నూర్ ) ఫిబ్రవరి 22,సూర్య మేజర్ న్యూస్**

పట్టభద్రులంతా ఏకమై కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు.శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలో నరేందర్ రెడ్డికి మద్దతుగా విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వ హించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను



వివరించారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని పట్టభద్రుల సమస్యలను పరిష్కరించటం కాంగ్రెస్ తోనే సాధ్యమని తెలిపారు గ్రామపంచాయతీ సెక్రటరీలను ప్రైవేట్ కళాశాలల అధ్యాపకులను కలిసి కరపత్రాలను అందించి నరేందర్ రెడ్డికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు స్లిప్పుల అందజేత

**జన్నారం, ఫిబ్రవరి 22, సూర్య మేజర్ న్యూస్ :**

ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రులకు సంబంధించిన ఓటర్ స్లిప్పులను శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన ఎన్నికల సిబ్బంది సమావేశంలో ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి అందజేశారు. ఈ రెండు స్థానాలకు పోలింగ్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉంటుందని రాజ మనోహర్ రెడ్డి తెలిపారు. పట్టభద్రులు 1300, ఉపాధ్యాయ ఓట్లు 101 ఉన్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ స్లిప్పులను మండల విద్యాధికారి విజయ్ కుమార్, పట్టబదుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ స్లిప్పులను ఆయా గ్రామాల కార్యదర్శిలకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ ఓటర్ స్లిప్పులను రెండు రోజుల్లో ఓటర్లకు అందేటట్లు చూడాలన్నారు. ఈ రెండు ఎన్నికల్లో మంచి వ్యక్తిని ఎంచుకొని ప్రలోభాలకు లొంగకుండా ఓట్లు వేసి గెలిపించుకోవాలన్నారు.

## సింగరేణి ఏరియా ఆస్పత్రిని అన్నివిధాల అభివృద్ధి పరచాలని డైరెక్టర్ కు వినతి

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 22, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆస్పత్రిని అన్ని విధాల అభివృద్ధి పరిచి వైద్యనిపుణులను నియమించాలని కోరుతూ సింగరేణి సంస్థప్రాజెక్ట్ ,ప్లానింగ్ డైరెక్టర్ కె వెంకటేశ్వర్లు ను ముస్లిం మైనార్టీ జేఏసీ అధ్యక్షుడు అమానుల్లాఖాన్ కోరారు. శనివారం ఆస్పత్రిని పరిశీలించేందుకు వచ్చిన డైరెక్టర్ పీపీ కి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమానుల్లా ఖాన్ మాట్లాడుతూ బెల్లంపల్లి సింగరేణి ఆస్పత్రిలో వైద్య నిపునులను పూర్తిస్థాయిలో నియమించాలని, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి పరచాలని, సిబ్బంది నియమించాలని డైరెక్టర్ పీపీని కోరారు. ఇందుకు స్పందించిన డైరెక్టర్ పీపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రానున్న రోజుల్లో బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి పర్చేందుకు కృషిచేస్తానన్నారు. వైద్యనిపుణులను, సిబ్బంది నియామకాన్ని చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పొట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**కాసిపేట, ఫిబ్రవరి 22, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని దేవాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు హాజీపూర్ మండలం నాగారం గ్రామ పంచాయతీ కారోబార్ కొడప కిరణ్ ఆధ్వర్యంలో శనివారం పరీక్ష సామాగ్రిని అందించారు. విద్యార్థులకు పరీక్షలు రాసేందుకు కావాల్సిన పరీక్ష ప్యాడ్లు, కమ్పాక్సు, పెన్నులు, స్కెల్లు, షార్పనర్లు, రబ్బర్లను దాత కొడప కిరణ్, హెచ్ఎం రాథోడ్ రమేశ్ తో కలిసి పంపిణీ చేశారు. స్వయంగా గిరిజనుడైనా తను గిరిజన ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు తన వంతుగా సహాయం చేయాలనే ఉద్దేశంతో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందించానని, దీనికి ఆనందంగా ఉందని దాత కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాథోడ్ రమేష్, ఉపాధ్యాయులు అంజాద్ పాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### 317 జి ఓ బాధితుల సమస్యలు పరిష్కరించాలని

# ప్రభుత్వాన్ని కోరాం

**-టిఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీష్**

**మంచిర్యాల టౌన్,ఫిబ్రవరి 22,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రం లోని టీఎన్జీవో భవన్ లో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి అధ్యక్షతన జిల్లా సర్వసభ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి టిఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు,అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు మారం జగదీష్ ముఖ్య అతిధిగా పాలుగోన్నారు. గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా మారం జగదీష్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల సాధన కోసం టీఎన్జీవో ముందు



ఉంటుందని అన్నారు.సి పి ఎస్ వ్యవస్థను రద్దుచేసి పాత పెన్షన్ వ్యవస్థను ఒ పి ఎస్ అమలు చేయాలని,317 జి ఓ బాధితుల సమస్యలు పరిష్కరించాలని,పి ఆర్ సి అమలు చేయాలని,పెండింగ్లో ఉన్న డిఏ లను వెంటనే ఇవ్వాలని,ఉద్యోగుల ఇవ్వవలసిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి ,సభ్యులు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి చర్చలు జరిపి సమస్యలను తొందరలోనే పరిష్కారం చెపుతామని తెలిపారు.ఉద్యోగులు నిత్యం ప్రభుత్వం వైపే ఉంటారని,ప్రభుత్వం కూడా ఉద్యోగుల సంక్షేమం చూడాలని అన్నారు.రాబోయే గ్రాడ్యుయేట్స్,టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ నిర్వహించేది కూడా ఉద్యోగులు అని అన్నారు.ప్రభుత్వ హాస్టల్ ఉద్యోగుల విషయం లోను ప్రభుత్వం సానుకూలంగా ఉండాలని కోరడం జరిగింది అన్నారు.ఈ సమావేశం లో టిఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి భూముల రామ్మోహన్,కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య,టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపు రావు,కోశాధికారి ఏ సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు కేజియా రాణి,శ్రీనివాస్,రామ్ కుమార్,అంజయ్య,నరేందర్,సంయుక్త కార్యదర్శిలు సునీత,పద్మలత ప్రభు, వెంకటకృష్ణ, పబ్లిసిటీ సెక్రటరీ యూసఫ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రావణ్,మంచిర్యాల యూనిట్ కార్యదర్శి అజయ్,మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్,బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు మోసిన్,కుమార్,సంజీవ్, ప్రణవానంద్,తదితరులు పాల్గొన్నారు.

## జాతర పోస్టర్లు ఆవిష్కరణ

**తిర్యాణి ఫిబ్రవరి 22 సూర్య మేజర్ న్యూస్**


తిర్యాణి మండలంలోని గుడిపేట్ దట్టమైన అటవీ ప్రాంతంలో వెలిసిన శ్రీశ్రీ సంగమేశ్వర శివాలయం జాతర పోస్టర్లను శనివారం రోజున స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు డిసిసి ప్రెసిడెంట్ కొక్కిరేల విశ్వ ప్రసాద్ రావు లతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఆవిష్కరించిన వారిలో ఆలయ కమిటీ సభ్యులు ఆత్రం భీమావు, మడావి భీమావు, ఆత్రం చందన్ షా, కొట్నాక పైకు, టూల్లి , లచ్చు తదితరులున్నారు.

## భీమయ్య కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటాం

**- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్.**

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 22, సూర్య మేజర్ న్యూస్:**

ఇల్లు కాలిపోయి నిరాశ్రయులైన ఇడిగిరాల భీమయ్య కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకుంటామని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తెలిపారు. శనివారం సాయంత్రం మండలంలోని బట్వాన్ పల్లిగ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిన ఇడిగిరాల భీమయ్య ఇంటిని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లు కాలిపోయిందని అధైర్య పడవద్దని భీమయ్య కు ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంగతి సత్యనారాయణ,కాంగ్రెస్ నాయకులు మునిమంద రమేష్, నాతరి స్వామి, బరిగెల రఘు,హరికృష్ణ,వెంకట స్వామి తదితరులు ఉన్నారు.



### పర్యావరణ ప్రజాభిప్రాయ

## సేకరణపై సమీక్షా సమావేశం

**మందమర్రి, ఫిబ్రవరి 22, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియాలోని శాంతిఖని భూగర్భ బొగ్గు గని ( పునర్వ్యవీకరణ) ప్రాజెక్టు సంబంధించి మార్చ్ నెల 6 వ తారీఖున ఉదయం 11 గంటలకు పురాతన శాంతిఖని కార్యాలయ సమీపంలో నిర్వహించనున్న పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ గురించి ఏరియా జీఎం దేవేందర్ అధ్యక్షతన సింగరేణి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శనివారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో జీఎం మాట్లాడుతూ అధికారులకు పలు సూచనలు, సలహాలను అందించి, చేపట్టవలసిన పనుల గురించి సంబంధిత అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం విజయ ప్రసాద్, ఏరియా రక్షణ అధికారి రవీందర్, ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, శాంతిఖని ఏజెంట్ ఖాదీర్, డీజీఎం ఐఈడి రాజన్న, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఎన్విరాన్మెంటల్ సెల్ అధికారి వెంకటరెడ్డి, అటవీ అధికారి రమణారెడ్డి, ఎస్టేట్ అధికారిని స్వప్న, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, సీనియర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## ఘనంగా జాతీయ మాతృ భాష దినోత్సవం

**భైంసా టౌన్,ఫిబ్రవరి 21,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గోపాల్ రావ్ పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంను నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య మాట్లాడుతూ మాతృభాషలో ఉన్న గొప్పతనాన్ని వివిధ ఆచార వ్యవహారాలను, సంస్కృతిని కాపాడుకుంటూ వాటిని రాబోయే తరాలకు అందించవలసినటువంటి బాధ్యత భాష పై ఉంటుందని, భాష లేకుంటే భావం లేదని ఆ భావాల వల్లనే ఒకరి అభిప్రాయాలను అర్థం చేసుకుని వారి ఆలోచనలు తెలుసుకుంటున్నాము అని తెలిపారు.మాతృ భాషలో ఉన్నటువంటి గొప్పదనం ఆ మాధుర్యం ఎనలేని భాష సంస్కృతిని ఇనుమడింప జేస్తుంది. మాతృభాషలో ఉన్న విలువలను తెలుసుకోవాలి ప్రపంచంలో ఉన్న మాతృభాష యొక్క గొప్పదనాన్ని ఆ మాతృభాషలో ఉన్న విలువలను సాంప్రదాయాన్ని ఆచార వ్యవహారాలను అంతరించిపోకుండా కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని గుర్తించి ఇటువంటి అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఫిబ్రవరి 21న ప్రకటించినదని యునెస్కో ప్రకటించినదని ప్రతి ఏటా నిర్వహించుకోవడం జరుగుతున్నది కావున ప్రతి ఒక్కరు మాతృభాషను ప్రేమించాలి అమ్మను అమ్మ భాషను ప్రేమిద్దాం గౌరవించాలి వాటిలో ఉన్న విలువల్ని ఇతర సాహిత్యంలోకి తీసుకోవాల్సిన బాధ్యత విద్యార్థుల పైన కవుల పైన రచయితల పైన ఉంటుందని వారన్నారు మీకు కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రఘునాథ్ భాషా అధ్యాపకులు యు రవికుమార్ ఆరె రాజు జాస్రలు ఇతర అధ్యాపకులు గుంత సుధాకర్ డా.ఓం ప్రకాష్,డా.సంతోష్ కుమార్,డా. నహీదా,డా.కల్పన, సురేందర్,దివ్య,రాజయ్య,శ్రావణ్య,కిషన్, ఆర్షియా ఉజ్మా,కార్యాలయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులను అందించారు.

## తెలంగాణలో రైతు వ్యతిరేక ప్రభుత్వం

### ....బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు

### డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.

**కాగజ్‌నగర్ రూరల్ ,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణలో రైతు వ్యతిరేక ప్రభుత్వం పాలన కొనసాగుతోందని బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. శనివారం కాగజ్నగర్ లో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాటలే ఇందుకు నిదర్శనం అని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 2014 నుంచి 2023 వరకు ఒక్క సంవత్సరం కూడా భూగర్భ జలాలు అడుగంటిన పరిస్థితి రాలేదన్నారు.కానీ కేవలం ఒక ఏడాదిలోనే భూగర్భ జలాలు ఎలా తగ్గుతాయని ప్రశ్నించారు. అనాలోచిత విధానాల వల్ల, ముందుచూపు లేకపోవడం వల్లనే ,రైతులు తాగు, సాగు నీరు లేక ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. సిర్పూర్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. తెలంగాణలో ఇప్పటికీ రైతు భరోసా ఇవ్వలేదని, రైతు రుణమాఫీ పూర్తి చేయలేదని విమర్శించారు.తెలంగాణ ఆత్మగౌరవ ఉద్యమం కేసీఆర్ చేశారని, తెలంగాణ కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడి ఆయన పోరాడారని గుర్తు చేశారు.సిర్పూర్ కాంగ్రెస్ పార్టీ లో ఇప్పటికైనా లుగా వర్గాలు ఏర్పడ్డాయని అన్నారు.

### పట్టభద్రుల,ఉపాధ్యాయ

## ఎమ్మెల్సీ అభ్యర్థులకు జనసేన మద్దతు

**భైంసా టౌన్,ఫిబ్రవరి 22,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్,నిజామాబాద్, మెదక్,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి భైంసాకు వచ్చిన కేంద్ర సహాయక మంత్రి,బిజెపి రాష్ట్ర అధ్యక్షులుకిషన్ రెడ్డికి జనసేన పార్టీ తరపున మద్దతూ లేఖను జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకేట మహేష్ బాబు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి ఆదేశాల మేరకు ఎన్డీఏ ప్రభుత్వ భాగస్వాములుగా బిజెపి అభ్యర్థి అంజి రెడ్డి ఎమ్మెల్సీ పోటీలో గెలుపు కోసం జనసేన పార్టీ తరపున మా పూర్తి మద్దతూ అని తెలిపారు.

## ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**వాంకిడి ఫిబ్రవరి 22 ,సూర్య మేజర్ న్యూస్**

మద్యం మత్తులో ఒంటిపై డిజీల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన శనివారం మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. వాంకిడి మండలంలోని కనర్గాం గ్రామానికి చెందిన సుంకం అనిల్(30) అనే వ్యక్తి గత కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. వ్యవసాయ పనులకు వెళ్లకుండా ఇంట్లో ఉన్న వస్తువులను అమ్ముతూ మద్యం తాగుతూ తిరుగుతుండేవాడు. కాగా ఈ నెల 9(ఆదివారం) తేదిన రాత్రి 10.30 గంటలకు మద్యం మత్తులోనే మళ్లీ మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వాల్సిందిగా ఇంట్లో వాళ్లతో గొడవ చేశాడు. కుటుంబ సభ్యులు మందలించినా వినకుండా క్షణికావేశంలో ఇంట్లో ఉన్న డిజీల్ను ఒంటిపై పోసుకుని నిప్పంటించుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే మంటలు ఆర్పి ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి మంచిర్యాల ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యుల సూచనాల మేరకు వరంగల్ లోని ఎంజిఎం ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. కాగా మృతుడికి భార్యతో పాటు మూడేళ్ల కూతురు, పదేళ్ల కుమారుడు ఉన్నారు. ఈ మేరకు మృతుడి తమ్ముడు సుంకం సునిల్ శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### ఉపాధ్యాయుల సమస్యల పై

## పోరాడిన ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే

### - బీజేపీ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య.

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 22,సూర్య మేజర్ న్యూస్ :**

ఉపాధ్యాయుల సమస్యల పై పోరాడిన ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అని బీజేపీ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య అన్నారు.శనివారం బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో బీజేపీ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్,మాజీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పాలుగోన్నారు.ఈ సందర్భంగా మల్క కొమురయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పై బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు.తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సహకారంతో ఉపాధ్యాయుల యొక్క హక్కుల కోసం బిజెపి పోరాటం చేస్తుందని తెలిపారు.గతంలో 317 జీ ఒ విషయంలో అప్పటి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ దీక్షలు చేసి జైలు పాలయ్యారు అని అన్నారు.అప్పటి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం బీజేపీ నాయకులు, కార్యకర్తలు పై ఎన్ని కేసులు పెట్టిన వెనుక అడుగు వేయకుండా ఉపాధ్యాయుల పక్షాన పోరాటం చేశామని తెలిపారు.కాబట్టి ఉపాధ్యాయిల పక్షాన ఉంటున్న బీజేపీ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీ సమస్యలు మండలి లో గళం వినిపించడానికి ఒక్క అవకాశం ఇచ్చి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టి వెంకట కృష్ణ,దుర్గం అశోక్,ఆకుల అశోక్ వర్ధన్, తుల ఆంజనేయులు,అమిరిశెట్టి రాజ్ కుమార్, రాచర్ల సంతోష్,అక్కల రమేష్,పల్లి రాకేష్, బుద్దారపు రాజమౌళి,దీక్షితులు,రాజబాబు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రణాళికతో చదువుకోవాలి

### - సమతా భారత్ ఐక్య వేదిక ప్రతినిధులు

**వాంకిడి ఫిబ్రవరి 22సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులు ప్రణాళిక రూపొందించుకుని చదువుపై దృష్టి సారిస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని సమతా భారత్ ఐక్య వేదిక ప్రతినిధులు జాడి అన్నారావు: జాడి ఆనందవు. డోంగ్రి ప్రవీణ్ కుమార్ సూచించారు. శనివారం వాంకిడి మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ బాలుర వసతి గృహంలోని విద్యార్థులతో సమావేశమై విద్యా ప్రముఖ్యతపై ప్రేరణ కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షలపై భయం. ఒత్తిడి వీడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని తెలిపారు. జీవితంలో ఏది సాధించాలన్నా చదువు తప్పనిసరి అని చదువుతో పాటు క్రీడాలు, తదితర రంగాల్లో రాణించాలని అన్నారు. చదువుకు పేదరికం అడ్డు కాదని ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## జిల్లాకు చేరుకున్న ఎం.ఎల్.సి. ఎన్నికల సామాగ్రి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల సంబంధిత సామాగ్రి జిల్లాకు చేరుకుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాకు చేరుకున్న ఎన్నికల సామాగ్రిని జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో రక్షణ చర్యల మధ్య భద్రపరిచారు, ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఎన్నికల నిర్వహణలో భాగంగా ఛాలెంజ్ ఓట్ల పేపర్లు, ఫారాలు 7బి, 14, 14ఎ, 16, బ్యాలెట్ పేపర్ అకౌంట్ ఫారం-16, బ్యాలెట్ బ్యాక్సు, బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ అధికారులు, పోలింగ్ ఏజెంట్లకు అందించే గుర్తింపు కార్డులు, బ్యాలెట్ పేపర్స్ కౌంటర్ ఫైల్స్, పేపర్ సీల్స్, మెటల్ సీల్స్, ఫర్నీచర్, ఇంకు బాటిళ్లు, సీలింగ్ వాక్స్, గన్నీ సంచులతో పాటు ఇతర ఎన్నికల సంబంధిత సామాగ్రి జిల్లాకు చేరుకుందని తెలిపారు. ఎన్నికల సంఘం అదేశాల మేరకు అధికారులు, సిబ్బందికి పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, వివిధ మండలాల తహశిల్దార్లు, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజేశ్వర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కె.వై.ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం నిర్వహించే సమావేశ స్థలం మార్పు

**నిర్మల్ ఫిబ్రవరి 22, సూర్య మేజర్ న్యూస్**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈనెల 24న పట్టభద్రులతో నిర్వహించే సమావేశ స్థలం మార్చినట్లు డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు శనివారం తెలిపారు. సోన్ మండలం కడ్తాల్ గ్రామ సమీపంలోని సాగర్ కన్వెన్షన్ హాల్ లో మధ్యాహ్నం 12 గంటలకు సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క హాజరు కానున్నారని పట్టబద్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీఎం సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రయాగ్రాజ్ మహా కుంభమేళాలో జాన్సన్ అభిమానుల పూజలు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రయాగ్రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాలో భూక్యా జాన్సన్ నాయక్ ఎమ్మెల్యే అవ్వాలని ఖానాపూర్ నియోజకవర్గనికి చెందిన యువకులు చుక్కల నరేష్ కుమార్, అమంద శ్రీకాంత్ లు మహా కుంభమేలలో మొక్కి తమ అభిమానాన్ని చాటుకున్నారు. భూక్యా జాన్సన్ నాయక్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలని ఈ సందర్భంగా వారు కోరుకున్నారు.

### బాధిత కుటుంబాలకు

## అన్ని విధాలుగా అండగా ఉంటాం

### -3కుటుంబాలకు 10వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేత

**పెంబి, ఫిబ్రవరి 22,సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని రాయదారి గ్రామంలో ఇటీవల సంభవించిన విద్యుత్ ప్రమాదంలో ఇల్లు దగ్ధం అయిన బాధిత కుటుంబాలను శనివారం ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పరామర్శించారు.ఈ సందర్భంగా విద్యుత్ ఘాతంలో ఇండ్లు దగ్ధమైన బాధిత కుటుంబాల ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా తనవంతుగా 3 కుటుంబాలకు 10 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ ఘాతంలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు.అన్ని విధాలుగా అందుకుంటామని భరోసా కల్పించారు. అనంతరం కోరుకంటి తండా గ్రామస్తులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కారిస్తానని తెలిపారు.తదనంతరం నాగపూర్ గ్రామానికి చెందిన మైసన్న ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సల్ల స్వప్నిల్ రెడ్డి, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, కౌన్సిలర్ జన్నారపు శంకర్ పెంబి మండల నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.